కుమారశతకము

శ్రీ

కుమారశతకము

క. శ్రీమద్వేంకటగిరివర।
ధామంబుననిల్చిభక్తతతిఁబ్రోచెడునా।
సామజవరదుండెప్పుడు।
నీమృదుశతకంబుఁగరుణనేలుఁగుమారా॥ ౧.

క. కంజభవాదులచేనర।
పుంజముగొనిరాముఁగొలుచుపూనికగలయా।
యంజనకొడుకీశతకము.
రంజింపఁగఁజేయుఁగాతరాజకుమారా॥ ౨.

క. కవితనుఁగలిగించినయా।
కవిమొదలగుసంస్కృతాంధ్రకవులకుమ్రొక్కుల్।
సవినయముగఁజేయుచునీ।
కవిచెప్పఁగుమారశతకకవితఁగుమారా। ౩.

చదివినపెద్దలుసభవా।
రిదితేలికతెలుఁగటంచునెంచఁగవలదీ।
చదివెడిపసిబిడ్డలకును।
జదువనిపెద్దలకుఁదెలియుసరళికుమారా॥ ౪.

తల్లికిఁదండ్రికిగురువున।
కెల్లప్పుడుదండమిడుచునేపనినైనన్।
మెల్లఁగవారలనడుగుము।
కల్లలుమాటాడమంచిగాదుకుమారా। ౫.

నిద్దురలేచియుమంచము।
నొద్దనెనిలుచుండివేడ్కనొదైవమునే।
ప్రొద్దంతసేయుపనులను।
వృద్ధిగఁబ్రోవుమనివేడుమీవుకుమారా॥ ౬.

ప్రొద్దుననిద్దురలేచియుఁ।
జద్దిఁదినివేగఁనీవుజమువులపంతుల్।
వద్దకుఁజనిఅఆలను।
దిద్దికొనుచునుండుమయ్యదినమ్ము ౭.

క. తెలతెలవారఁగ లేచియుఁ।
బలుదోమియుమురికిలేనిపంచలతోనీ।
పలకయుఁబలపముఁబుస్తక।
ములుజేకొనిబడికిఁజనుముముద్దుకుమారా॥ ౮.

క కచ్చికతోఁబలుదోమియు।
ముచ్చలుచొక్కాలుచలువమొలబట్టలుమేల్।
కుచ్చులకుళ్ళాయిడుకొని।
ముచ్చటగాబడికిఁబొమ్ముముద్దుకుమారా॥ ౯.

క పిల్లలుపిలచినతోడనె।
యల్లరిలేకుండలేచియతివేడుకతో।
జల్లగఁజనిబడిలోపలఁ।
బల్లపైనిఁగూరుచుంటబాగుకుమారా॥ ౧౦.

క. అబ్బాయీబడిలోనికి।
గొబ్బునఁబోకున్ననిన్నుఁగొందఱుపిల్లల్।
దబ్బునపీడ్చుకఁబోవుదు।
రబ్బబ్బాయనినవిడువరయ్యకుమారా॥ ౧౧.

కుమారశతకము.

బడిలోనికిఁబొమ్మనఁగను।
దడదడయనిదిగులుఁజెందితట్టలగాదెల్।
పడకటిగదులనుపిడకల।
గుడిసెలలోదాగకయ్యగోలకుమారా॥ ౧౨.

పప్పులుబెల్లముదెమ్మని।
తిప్పలఁబెట్టకుమునీకుఁదెచ్చినవియునీ।
యప్పయొసంగినవానినిఁ।
దప్పకదీసికొనిబడికితరలుకుమారా॥ ౧౩.

అమ్మనుబాల్పెరుగులుతే।
తెమ్మనితంటాలుబెట్టఁదేలేకనులే।
లెమ్మనికోపముసేయును।
అమ్మయిడినదానిఁగుడిచియరుగుకుమారా॥ ౧౪.

పాచిముఖంబునలేచియు।
గోచినిమొలఁబెట్టికొనకగుడుగుడుగుంజాల్।
పాచికలాడుచునుండిన।
జీచీయనితల్లిగొట్టుఁజిన్నికుమారా॥ ౧౫.

క. ఇతరులయెంగిలియన్నముఁ।
గతుకంగాఁబోకువారిగలరోగముసీ।
కతుకునుమూతికిఁగావున।
సతతముఁబండైనజీఁకఁజనదుకుమారా॥ ౧౬.

క. అన్నలదమ్ములతోనీ।
వన్నముదినునపుడువారినల్లరిగనునీ।
వెన్నుఁడుఁబలుకకుపలికినఁ।
దన్నులుదన్నుదురుతల్లిదండ్రికుమారా॥ ౧౭.

క. కంచముగిన్నియుఁజేవిడి।
లించకతినివేగమూతిలేచిగడుగుటల్।
క్రొంచెముజదివియుమాపులు।
మంచముపైఁబండుకొనుటమంచికుమారా॥ ౧౮.

క. ఏబువ్వబెట్టినదిను।
మాబువ్వేబెట్టుమనుచునలుగకుకడసా।
రేబువ్వలేకయేకొర।
డాబువ్వనుబెట్టుఁబంతులయ్యకుమారా॥ ౧౯.

క. కొట్రన్న మైనఁగానీ।
గోష్టిలచల్లయినగానికోపపడకమీ।
కుట్రలతో జుఱుజుట్టని।
జుట్టుకొనియు లేచిపొమ్ముసొగసుకుమారా॥ ౨౦

క, అంతనియింతనియింటను।
గంతులువేసినను మేలుగలుఁగదుబడిలోఁ।
బంతులుకోపము సేయును।
సంతోషముతోడబడికిసాగుకుమారా॥ ౨౧

క. చూచినవస్తువులనుఁదలి।
దాచినవస్తువులఁదెచ్చితనకిమ్మనినీ।
వాచకయుడుఁగకుబలుమరు।
నాచారముగాదునీకునరయఁగుమారా॥ ౨౨.

క. సొమ్ములుసొగసులుగోరకు।
కమ్మనిపచ్చళ్ళుఁగూరగాయలెపుడుతే।
లెమ్మనిమారాముసేయక।
తమ్ములతోఁగూడిచదువఁదగునుకుమారా॥ ౨3.

క. తలదువ్వికొనియుఁబువ్వులు
గలకొలఁదినిబెట్టికొనియుగాఁగునటి కెలోఁ।
గలనీళ్ళుబోసికొనినీ।
చలువపరయిదోడిగిబడికిఁజనుముకుమారా॥ ౧౪

క. పుస్తకములుటోపియునీ।
వస్త్రింబులుమురికిసేయ వలవదెపుడునే।
మోస్తరునఁ జరుగనివ్వకు।
పస్తుగబడికెపుకుబోకు బాలకుమారా॥ ౧౫.

క. తెంపునఁదలిదండ్రులునిను।
బంపినబడితట్టుబోక బాజారులలోఁ।
గొంపలవెంబడిఁదిరిగిన।
జెంపలువాయింత్రువేగఁ జేరుకుమారా॥ ౧౬.

క. బలముగఁదినితిరిగిసనిను।
పొలములువడిమున్నదున్న పోతందురుగా।
తలవంచిచదివినసుజన।
ములుగనిమొనగాఁడవండ్రు భువినికుమారా॥ ౧౭.

క. ఎక్కడనైననుగోడల।
బొక్కలలోఁ వ్రేళ్ళుబెట్టఁ బోకుముబాముల్।
జిక్కించుకొనియునిన్నుజు।
రుక్కనఁగఱవంగఁజూచు రూఢిఁకుమారా॥ ౨౮.

క. బావులనుఁదొంగిచూడకు।
మావులదొడ్లోకిఁబోయి యాటాడకుమీ।
త్రోవనునెగురుచుఁబోవకు।
మావలమోసంబువచ్చు నయ్యకుమారా॥ ౨౯.

క. బొమ్మలుబోగము వాండ్రును।
దొమ్మరవాండ్రాడుచుండఁ దోవనుసావా।
సమ్మునకేపిల్లడువిను।
రమ్మనఁగనుబోయినిల్వ రాదుకుమారా॥ 3౦.

క. పండ్లనిబాజారునవిని।
యిండ్లకుఁజనిడబ్బు గింజలిమ్మనిమారా।
ముండ్లనుజేసినఁదల్లియుఁ।
బండ్లనుబటపటనుగొఱికి బాదుకుమారా॥ 3౧

క. ఎండలవానలలోపల।
కొండలవాగులకుఁ జెరువు కోనేళ్ళకుఁ బో।
కుండుము కాల్జారినను।
క్కుండయినను లేవదియ్యఁ గలఁడె కుమారా॥ ౩౨.

క. కుక్కలఁ గాకుల గ్రద్దల।
మక్కువతోఁ బాలురువ్వ మార్గస్థులకున్।
దక్కునఁ దగిలినవారుపై।
టక్కునఁ గొట్టుదురు చెంపదప్పకుమారా॥ ౩౩.

క. ఆట్లాడఁ బోయి పెద్దలు।
పోట్లాడఁగఁ జేయకయ్య బుద్ధిగలిగియే।
తిట్లాడక బాలురతోఁ।
గొట్లాడకఁ గూడియాడికొనుము కుమారా॥ ౩౪.

క. పండుగదినములలోపల।
దండిగ భుజియించి తల్లిదండ్రులతోనే।
యుండుము వీధులలోపల।
పుండాకోరులను గూడఁ బోకు కుమారా॥ ౩౫.

క. పెద్దలుబిలచినవారల।
వద్దకుఁజనినిలువఁబడియు వారలనోళ్ళన్।
బుద్ధులమాటలువినిపెర।
సుద్దులకనుబోకఁజనుముసుమ్ముకుమారా॥ ౩౬.

క. చదువఁగవ్రాయఁగఁజేయుట।
చదువా యదిగొల్లవానిచదువేకాదా।
చదివినదర్థముసెప్పెడి।
చదువేచదువయ్యబాగఁ జదువుకుమారా॥ ౩౭.

క. చక్కఁగఁజదువఁగనేరక।
కొక్కెరమాటలనునేర్చికొన్నజనంబుల్।
కుక్కనుచీకొట్టినగతి।
నెక్కడికినిఁజేరనియ్య రెవరుకుమారా॥ ౩౮.

క. పాటలుబాడఁగనేర్చినఁ।
గోటివరాల్కుప్పలైనఁ గోరరునినుమేల్।
పాటలుబాడుమటందురు।
కోటలలోరాజులైనఁగోరికుమారా॥ ౩౯.

క. ఇతరులకుఁ జదువుబాగుగ।
నతికినదనిదిగులుపడక యభిమానముతో।
సతతమువిడువకచదివిన।
నతిశయముగఁజదువునీకు నబ్బుకుమారా॥ ౪౦.

క. ఎక్కములువెరసులుకానులు।
తక్కినమానములుచదువఁదలవనిచోనే।
లెక్కయినరాదుగావున।
ముక్క్యముగానేర్చ్చికొనుము ముందుకుమారా॥ ౪౧.

క. చదివినదిమరచిపోకుము।
చదువఁగవలసినదిబాగ చదువుకొనుము తేఁ।
పడమాపిదిచదివెదనని।
మదమునఁదిరుగకుము తేఁపుమాపుఁగుమారా॥ ౪౨.

క. ఇతరులనుజూచిలెక్కలు।
సతతమువేయుటయుఁవ్రాయఁజనఁగూడదురా।
మతిహీనమానుతుదినీ।
గతియంతేతెలివిరాదుగదరకుమారా॥ ౪౩.

క. ఒజ్జలు సెప్పిననీతులు
బొజ్జనిడికొనుము మరువఁబోకుము బళిరో
గుజ్జగుతాటాకులునీ
గజ్జెలగంటమున వ్రాయఁ గనుము కుమారా॥ ౪౪.

క. కాపీబుక్కులుచక్కఁగ
నీపెన్సలు రూళ్ళువేసి నీటుగదస్తూ
రీపాటిలోపముంచక
రాపాడఁగ వ్రాయవలయురా సుకుమారా॥ ౪౫.

క. బడియందుఁ జనువునప్పుడు
గుడగుడయనిమాటలాడఁ గూడదు పాఠాల్
తడబడకఁ జదువవలయును
విడువఁదురాలేఁదటన్న వినుము కుమారా॥ ౪౬.

క. పాటము పద్యము చదివిన
ధాటిగఁ జదువంగవలయు ధైర్యముతోనే
మాటడిగినఁ జెప్పిననీ
సాటియెవరు లేరటంద్రు సభను గుమారా॥ ౪౭.

క. నీపుస్తకమునుబలకయు।
మాపులుమధ్యాహ్నమయిన మరువకుబడిలో।
నేపిల్లవాఁడుజూచిన।
రూపయినను జూపఁడయ్య రూఢికుమారా॥ ౪౮.

క. పంతులులేనప్పుడుర।
వ్వంతయునల్లరినిఁజేయవలవనువారా।
చెంతలఁగనుగొనినీచే।
యంతయుఁబగులంగఁజేతురయ్యకుమారా॥ ౪౯.

క. కసరెనుపంతులటంచును।
మసెలపయినిదాగిబడికిమసలినఁదల్లే।
పసివాఁడవనుచుఁజూడదు।
కసపిసనలుపుజుమిచెవులుకందఁగుమారా॥ ౫౦

క. ఒంటికిరెంటికిననిజని।
కొంటెలతోఁగూడియాడుకొనఁబోకుమురా।
తంటాలుబెట్టిపంతులు।
గంటయినను నిలువఁబెట్టుగదరకుమారా॥ ౫౧.

పప్పును పండ్లుమితాయిలు।
నప్పచ్చులుదినుచుబడికినరుగకుపిల్లల్।
చప్పట్లఁగొట్టియడుగుదు।
రప్పటిలోనెజ్జకొట్టునయ్యకుమారా॥ ౫౨.

గడబిడయనిబాజారున।
వడివడిగా నెవ్వరయినవాగుచునుండన్।
బడియుండుఁబలకదస్త్రము।
విడిచియుఁబరుగెత్తఁబోకువేగకుమారా॥ ౫౩.

జుట్టువిరబోసికొనిమసి।
బట్టలుగట్టుకొనిపిచ్చివానిగనొసలే।
బొట్టును లేకుండినని ను।
పట్టపగటిదయ్యమంద్రుపరులుకుమారా॥ ౫౪.

మాపులుదీపముబెట్టియు।
నోపికతోఁజదువుకొనుచు నొకనాడయినన్।
నీపనిమానవకచేసిన।
లోపమురాదయ్యచదువులోనఁగుమారా॥ ౫౫.

క. నీటుగదీపముమాపటి।
పూటనుబెట్టుకొనిచదువుపుస్తకమునున।
వ్వాటలపాటలమాటల।
గోటుగగడుపంగఁబోకుకూర్మికుమారా॥ ౫౬.

క. అవ్వలుదీపముబెట్టియుఁ।
గవ్వముతోఁజల్లఁజేయుకాలమునందే।
చివ్వనలేచియుపాఠము।
మవ్వముగనుఁజదువుచుంటమంచికుమారా॥ ౫౭.

క. పిల్లలుచదువుటఁగనివెడ।
గొల్లనివలెనిల్వఁబడకుకోతులవలెనే।
చిల్లరపనులనుజేయకు।
మల్లరిపాలగుచుఁబోదువపుడెకు[illegible]రా॥ ౫౮.

క. సంతోషముతోనాడఁగ।
బంతులుసెలవియ్యఁగానెపదుగురతోడఁ।
బంతులగోలీల్కుప్పల।
గంతులుజరిపట్టిలాడఁగదలుకుమారా॥ ౫౯.

క. ఏపనికి ననుబంపిన।
నాపనిఁబోఁగొట్టియాటలాడుచునున్నం।
బాపడవని పెద్దలుదయ।
జూపకకొట్టెదరునిన్నుజూచికుమారా॥ ౬౦.

క. ఆటలనుమరిగిబడికోక।
పూటయినను బోకపలకపుస్తకములుమీ।
గాటనఁబెట్టియువేళకు।
గూటికినిలుజేరఁదల్లిగొట్టుఁకుమారా॥ ౬౧.

క. నిత్తెముబడికరుగకతలి।
ముత్తెవ్వలజెప్పుమనుచుముందంపినచే।
యుత్తరముఁజూపమాస్టరు।
బెత్తముచేఁగొట్టునయ్యపిన్నకుమారా॥ ౬౨.

క. ఉడికియునుడకనియన్నము।
కడుపునఁదినఁబోకునొప్పిగలుగునురుచిగా।
నుడికినయన్నముగూరలు।
గుడుచుటనారోగ్యంబుమంచిగుణముకుమారా॥ ౬౩.

క. పచ్చివిపుచ్చు విపక్షులు।
గిచ్చినకాయలనుదినుటగిట్టదు పెద్దల్।
మచ్చికతో నిచ్చినవే।
పుచ్చుకొనియుఁదినుటమంచిబుద్ధికుమారా॥ ౬౪.

క. పప్పన్నమునకుఁబోయిన।
నప్పచ్చులు నేయి పెరుగునాకులుపక్కల్।
చెప్పించియునీకన్నియు।
నిప్పించుమటంచు వాగకెపుడుకుమారా॥ ౬౫.

క. చలికాలమునీయింటను।
గలబట్టలఁగప్పికొనుము కాసేపయినన్।
మొలబట్టతోడఁదిరుగకు।
చలిపుట్టునుజలుబుసేయసాగుకుమారా॥ ౬౬

క. చలిమంటలనుచువీధిని।
గలపుల్లలు దెచ్చి నిప్పుకలు పెట్టినను।
చలిమంటబట్టలంటిన।
గిలిమంటై పుండులౌనుగీడుకుమారా॥ ౬౭

వడగండ్లుదినకు వానల।
వడివడిగనుబరుగులిడకువలదనుపండుల్।
పిడువకతినఁబోకుమురా:
గడగడచలిజన్ని నీకుఁగలుఁగుకుమారా॥ ౬౮.

క. దడదడయురుముల మెఱుముల।
చెడువానలుగురియఁబోడవుచెట్టులమేడల్।
గుడిగోపురములనిల్వకు।
పిడుగులువడుపౌడవుచోట్లపిచ్చికుమా॥ ౬౯

క. పెద్దలువలదనిచెప్పిన।
దెద్దయుఁనను జేయబోకుమెఱిఁగిననినుగం।
గెద్దనిమొద్దనిపిలుతురు।
బుద్ధిగలిగిమంచిపనికిఁబొమ్ముకుమారా॥ ౭౦.

క. అయ్యలువలదనిచెప్పిన।
గొయ్యలుఁ(వ్రేలాడుచెట్టుకొమ్మలతోనే।
యుయ్యాలలూఁగఁబోకుము।
చెయ్యూకాలోవిరుంగజేయుకుమారా॥ ౭౧.

క. కొడవలిగొడ్డలికత్తెర।
పిడికత్తియుచాకుకత్తిపీటలతో మా
మిడిపండులైనఁగోయుఁగ
గడఁగకుజెయికాలుదెగునుగానకుమారా॥ ౭౨

క. పొరుగింటిపిల్లవారలు।
పరమాన్నముగారెబూరెపండ్లేవయినన్।
బెరిమనుదినుచుండుటఁగని।
బిరబిరనీవడుగకయ్యపిన్నకుమారా॥ ౭౩.

క. పిల్లలమెల్లఁగరమ్మని।
గిల్లియుజగడాలుదేకుగీపెట్టుచునా।
పిల్లలుదల్లికిఁజెప్పిన।
నల్లరిగనుదిట్టిగొట్టునామెకుమారా॥ ౭౪.

క. రోగులఁబిచ్చిబికారుల।
జోగులజంగములపిల్లజట్టులవారిన్।
మూగలముక్కిడివారిని।
నాగడపుంబల్కుబల్కకయ్యకుమారా॥ ౭౫.

క. గుడ్డినిఁజెవిటినిమూగిని।
బుడ్డలుగలవారిఁబెద్దబొజ్జలవారిన్।
దొడ్డిగకాళ్లలవారిని।
నొడ్డెలనెగతాళిసేయకుండుకుమారా॥ ౭౬.

క. అసెవసెయనియాడంగుల।
పసితనమునఁబిలువఁబోకుపరువుదొలఁగురా।
పసివాఁడవనుచుఁజూడరు।
కసరచుఁగొట్టెదురుచెంపకాయకుమారా॥ ౭౭.

క. రారాపోరాయనిపెర।
వారలఁబిలువంగఁబోకువారలునిన్నా।
తీరునఁబిలచిననీకే।
తీరునమర్యాదదక్కుఁధీరకుమారా॥ ౭౮.

క. గచ్చుటరుంగులనిలచియు।
వచ్చుచుఁబోవుచునుదిరుగువారలనెపుడున్।
బిచ్చిగమాట్లాడకురా।
వచ్చునుగోపంబుమాటవచ్చుఁగుమారా॥ ౭౯.

క. కాలికిఁజెప్పులుదొడుఁగక।
కాలవకునుబోకుముచటఁగలముండులునీ।
కాలినివిరుగునుజీఁకటి।
కాలములోఁదేలుపాముగరచుకుమారా॥ ౧౦.

క. పెంటలుపేడలుద్రొక్కిన।
వెంటనెకాల్లడిగికొనకవేసరిననునీ।
జంటకుమారులుటిల్లా।
లంటనినిన్నంటనియ్యరయ్యకుమారా॥ ౧౧.

క. బఱ్ఱెలుపొడుచునుగాడ్దెలు।
గుఱ్ఱంబులుఁతన్నుబొరుగుకుక్కలుగరచుఁ।
గొఱ్ఱెలుఁబుఱ్ఱనిచీదును।
వెఱ్ఱిగఁజనబోకువానివెంటకుమారా॥ ౧౨.

గొడ్లనుగాయుఁగజనియే।
గొడ్లనునీవెక్కిదవృడుగొట్టకుమివా।
గొడ్లెక్కినముకుడొంకల।
రొడ్లనుజనునపుడుచెట్లపొద్దుకుమారా॥ ౧౩.

క. కోళ్ళనులేళ్ళనుగట్టిపొ
ట్టేళ్ళనుపందెంబువేయుటెఱిగియునీవా
వేళకుఁజూడఁగఁబోకుము
కాళ్ళనుద్రొక్కుదురుసందుగాకకుమారా॥ ౧౪.

క. చుట్టములఁజూచునేడుక
బుట్టినబడిసెలవు నీకుబుట్టిననాఁడే
తట్టునఁజనివారలఁగని
గుట్టుగరమ్మయ్యాజమవుకొనఁగకుమారా॥ ౧౫.

క. జలదారిముఱుగుపెంటలు
గలతావులనిలువబోకుగబ్బుగలుగురా
తలనొప్పిగలిగియటపై
బలుపలురోగములుపుట్టుబాలకుమారా॥ ౧౬.

క. నిమ్మలజామలదబ్బల
కమ్మనిమామిళ్ళపనసఖర్జూరముదా
నిమ్మలనీడలనిలువుము
తుమ్మలదరినిల్వకెపుడుతొలఁగుకుమారా॥ ౧౭.

క. నెలకొకనాఁడైననునీ
తలకాయనునూనెచేతఁదట్టించుమురా।
కలలెపుడురావునిద్దుర।
గలుగునుజమువుటకుఁదెలివిగలుగుకుమారా ॥౮౮.

క. పొగచుట్టలుబీడీలును
సిగరెట్టులుతాగఁబోకుచిన్నప్పుడెయా।
పొగచేతనురొమ్మెండును!
సొగసగునీపెదవినలుపుసోకుకుమారా॥ ౮౯.

క. ముక్కుపొడిబీల్చుచుండినఁ।
జొక్కాయలుమరకలగునుసోలలవలెనీ।
ముక్కులచక్కనఁజెడుఁదల।
కెక్కునుగొంతుకకుఁజేరునెపుడుకుమారా॥ ౯౦.

క. చుట్టలుమీటుచుబాజా।
ర్నట్టనడుమనిలచినిలచినవ్వుచుటోపీల్!
బెట్టియుబుక్కులుబట్టియుఁ।
బొట్టలుమవ్వుచునుఁదిరుగబోకుకుమారా॥ ౯౧.

క. చీట్లాట నేర్చికొనకుము।
పోట్లాటలు వచ్చు జనువు పోవును బాడై।
తిట్లాట లేని చనువుల।
పోట్లాటలు నేర్చికొనగ పొమ్ము కుమారా॥ ౬౨.

క. బడిలోని బలపమైనను।
గుడిలో పలితులసి తోటకూరాకైనన్-
దడికందిపుల్లలైనను।
తడబడక నుదొంగిలించఁ దగదు కుమారా॥ ౬౩.

క. దాణా వేయుటకొఱకును।
కాణాంబులఁ జూచి దోసకాయలనైనన్।
బూనిక దొంగిలబోకుము।
ఠాణాలో దెబ్బలయ్యెడ జనుకు మారా॥ ౬౪.

క. తోటలను దొడ్లలోపల।
వాటంబగు పండ్లఁ జూచి వహ్వా రెయనిమే।
చోటనక కొయ్యఁబోకుము।
మాటనినినుగొట్టుఁ దోటమాలి కుమారా॥ ౬౫.

క. ఎరిఁగినదెరుఁగనటంచును।
నెరుఁగని దేనెరుఁగుమనని యెంగిలిమాటల్।
వెరువకఁబలుకకుపలికిన।
నరనిముసము నిలువనియ్యరయ్య కుమారా॥ ౯౬.

క. అదలించిన బెదరించిన।
పదపదయనినిన్నుఁ గ్రిందఁబడఁద్రోసిననీ।
వదరక బెదరక నిజమును।
వదలకు రానీకు మేలువచ్చుఁగుమారా॥ ౯౭.

క. ఉప్పని చప్పని మాటలఁ।
జెప్పినవి నివారు నీకుఁ జెప్పినరీతిం।
జెప్పకు మెప్పుడ బద్ధము।
పప్పులుదినకుండ రాలుపండ్లు కుమారా॥ ౯౮.

క. నవ్వులకైనన బద్ధం।
బవ్వలతోనైన నెప్పుడాడకుగీడౌ।
నివ్వసుధలోనతెంగెడు।
పువ్వయినను దొంగిలంగఁబోకు కుమారా॥ ౯౯

క. ఏతప్పు పనులు సేసిన।
తాతప్పులునయ్యవార్లుతగుపెద్దలుని।
న్నాతప్పులడుగదాచక।
నీతప్పులనొప్పికొనుటనీతికుమారా॥ ౧౦౦.

క. మస్తుగఁజదివిననీకును।
రస్తాపనివచ్చుడబ్బురాజేయునురా।
దుస్తురుమాలలువెసియు।
ముస్తీబుగఁదిరుగవచ్చుముం సుకుమారా। ౧౦౧.

క. గట్టిగజదివియుసర్టిఫి।
కెట్టునుదేకున్ననిన్నుకేర్లెస్సనుచుఁ।
వెట్టిపనియైననియ్యరు।
పొట్టకుఁగూడైనజిక్కఁబోదుకుమారా॥ ౧౦౨.

క. వారములోపలఁబ్రతిశని।
వారమునాఁడైననొక్కవాఁడవెలోకా।
ధారునిసంగీతంబులు।
కోరికతోఁబాడుచుండుగురిగకుమారా॥ ౧౦౩.

క. దేవునిభజనలుచేసెడి।
తావులకునుబోయిపిల్లతంత్రంబులలో।
నీవునుజేంకస్వామికి।
గావలసినపాటపాడికదలుకుమారా॥ ౧౦౪.

క. మాపులుమంచంబెక్కియు।
నోపికతోనొక్కసారియోసర్వేశా।
యీపగలునేనుజేసిన।
పాపములక్షమింపుమంచుపండుకుమారా॥ ౧౦౫.

క. చిల్కావేంకటకృష్ణుఁడు।
బల్కినయీబాలనీతిపద్యములెల్లన్।
గుల్కుచుజదివియుముద్దుల।
చిల్కలకునునేర్పవచ్చుజిన్నికుమారా॥ ౧౦౬.

క. కుండినసీమనుకరణపు।
పిండులలోమేటియనఁగఁబేర్వడసినప్రా।
ఘండగుబాల్లయ్యామా।
త్య్రండీకవివరునిజనకుడోయికుమారా॥ ౧౦౭.

క. ధరహరికరుణాభిరంగీ।
పురినిఁగుమారాఖ్యశతకమును గ్రీస్తుశకం।
బిరువదవశతాదినిశా।
ర్వరినామకవత్సరమునవ్రాసెఁగుమారా॥- ౧౦౫.

సంపూర్ణము.

